: www.aknu.edu.in
: nannayavani@aknu.edu.in
: nannayanewstv
: Adikavi Nannaya University
: 9701293231

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కె.పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 42 | 17-07-2023 | పుటలు : 4




## ఏఐ విప్లవంలో మన విద్యార్థులను

# క్రియేటర్లను చేద్దాం

### వీసీల సమావేశంలో తన విజన్‌ను ఆవిష్కరించిన సీఎం వైఎస్ జగన్

అమరావతి (14.07.23 (మీడియాసెల్)

ఆంధ్రప్రదేశ్ విద్యా విధానం లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను ప్రవేశ పెట్టడం ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ బోధన, నేర్చుకునే సామర్థ్యం పెంచడంతో పాటు.. వారిని ఏఐ క్రియేటర్లుగా తీర్చిదిద్దేలా పాఠ్య ప్రణాళికలు రూపొందించాలని ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్సిటీల వీసీ లకు పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు కరిక్యులమ్ ఏఐ ఒక భాగం కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తు విద్యా విధానాన్ని ఏఐ మార్చబోతోందని, ఈ రూపంలో ప్రపంచం నాలుగో పారిశ్రామిక విప్లవం దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. బోధన, నైపుణ్యాభివృద్ధిలో తొలిసారిగా ఎమ ర్జింగ్ టెక్నాలజీ అనుసంధానం చేసేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. విద్యా శాఖ అధికారులు, విశ్వవిద్యాల యాల వైస్ చాన్సలర్లతో గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రాక్టికల్ అప్లికబులిటీ ఆఫ్ నాలెడ్జ్ను తీసుకురావడంతో పాటు మరిన్ని వర్టికల్స్ చదువు కునే అవకాశం ఇవ్వాలన్నారు. సాంకేతిక వైద్య విధానాలు అందుబాటులోకి రావడంతో వైద్య విద్య పాఠ్య ప్రణాళిక, బోధనలో రోబోటిక్స్, ఏఐల ప్రాధాన్యం పెంచాలని చెప్పారు. నాలుగవ పారిశ్రామిక విప్లవంలో ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయడమే లక్ష్యంగా అడుగులు ముందుకు వేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆ వివరాలు సీఎం జగన్ మాటల్లోనే...

### ఫ్యాకల్టీల్లో ఆప్షన్లు పెంచాలి.

▶▶ జర్మనీ వంటి దేశంలో నైపుణ్యం కలిగిన మానవ వనరుల కొరత ఉంది. పాశ్చాత్య ప్రపంచం అం తా జనాభా అసమతుల్యత (డెమొగ్రఫిక్ ఇన్బ్యా 'లెన్స్)ను ఎదుర్కొంటోంది. కానీ, భారతదేశం లోనైనా.. ఆంధ్రప్రదేశ్లో చూసినా సుమారు 70 శాతం మంది పనిచేసే వయస్కులు ఉన్నారు. వీరికి సరైన విజ్ఞానం, నైపుణ్యం అందించేందుకు విద్యా రంగంలో మార్పులకు శ్రీకారం చుట్టాలి.

▶▶ ఇప్పటి వరకు మన విద్యార్థులకు కొన్ని సబ్జెక్టు లను మాత్రమే నిర్దేశిస్తున్నాం. అదే పాశ్చాత్య లో ఒక ఫ్యాకల్టీలో చాలా దేశాల కరిక్యులమ్ వర్టికల్స్ కనిపిస్తాయి. అక్కడ బీకాంలోనే మేనేజ్మెంట్, ఫైనాన్షియల్ మార్కెట్, అసెట్ రిస్క్ మేనేజ్మెంట్ సెక్యూరిటీ అనాలసిస్ ఇలా ఎన్నో ఉంటాయి. ఇవి మన దగ్గర లేవు...

▶▶ మన వాళ్లు మంచి డిగ్రీ కోసం విదేశాలకు వెళ్లి ల్సిందే. ఏపీలో చదువుకునే విద్యార్థులకు నచ్చిన వర్టికల్స్ చదువుకునే అవకాశాలు ఇవ్వాలి. తాజాగా డిగ్రీలకు సంబంధించి క్రెడిట్స్ ఇస్తు న్నాం. ఇకపై వాటి స్థాయిని పెంచుతూ ప్రతి ఫ్యాకల్టీలో ఎక్కువ ఆప్షన్లలో బోధన సాగించాలి. ఇప్పటికే ఇంటర్న్షిప్ తప్పనిసరి చేసి, ఉద్యో-గాల కల్పన దిశగా అడుగులేశాం. విద్యార్థుల ఉన్నతికి ఇలాంటి ఎన్నో మార్పులు అవసరం.

- విద్యా వ్యవస్థలో ఏఐ, ఏఆర్, వీఆర్ సాంకేతికతతో బోధన.. తొలిసారిగా టీచింగ్, లెర్నింగ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్తో అనుసంధానం..
- 4వ పారిశ్రామిక విప్లవంలో ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయడమే లక్ష్యం
- టెక్నాలజీ సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ధ్యేయం ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు సమూల మార్పులు
- పాఠశాల, ఉన్నత విద్యకు వేర్వేరు బోర్డులు ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రతిభావంతులతో అకడమిక్ బోర్డు.. ఆక్స్ఫర్డ్, హార్వర్డ్, కేంబ్రిడ్జ్లోని బోధన పద్ధతులు, కరిక్యులమ్, ప్రశ్నపత్రాలతో సరికొత్త పాఠ్య ప్రణాళిక
- విద్యార్థికి నచ్చిన కోర్సులను అభ్యసించే అవకాశం మెడికల్ సహా అన్ని రకాల విద్యలో ఏఐ రోబోటిక్స్ బోధన.. బోధన, పాఠ్య ప్రణాళికలో ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశాలు
- అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఇవి సమానంగా అందాలని దిశా నిర్దేశం

### మెడికల్ కోర్సుల్లో సాంకేతిక విజ్ఞానం పెంపు

▶▶ వైద్య విద్య కోర్సుల్లోని బోధన పద్ధతుల్లో గణనీ యమైన మార్పులు రావాలి. భవిష్యత్తులో ఐదేళ్ల మెడికల్ కోర్సులో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచాలి. శరీర భాగాలను కోసి ఆపరేషన్ చేసే రోజులు మారిపోయాయి. కంప్యూటర్ల ద్వారా ఏఐను వాడకుని చిన్న చిన్న రంధ్రాలతో ఆప రేషన్ చేస్తున్నారు. అందుకే వైద్య విద్యలో రోబో టిక్స్, ఏఐలను భాగస్వామ్యం చేయాలి.

▶▶ హరియాణలోని ఒక మెడికల్ కాలేజీలో ఇలాంటి కోర్సులనే ప్రవేశపెట్టారు. కేవలం మెడిసిన్లో చికిత్సకు సంబంధించిన విజ్ఞానం ఇవ్వడమే కాదు, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగిం చడంపై కూడా పాఠ్య ప్రణాళికలో జోడించాలి.

### త్వరలో ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్

▶▶ ఏపీలో ఆర్బీకేల ఏర్పాటుతో వ్యవసాయం చేసే తీరులో గణనీయమైన మార్పులకు శ్రీకారం చుట్టాం. మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే గ్రామ స్థాయిలోనే రైతును చేయి పట్టుకుని సాగు చేయించే వ్యవస్థను తీసుకొచ్చాం.

▶▶ ఇంతటితో ఆగిపోకుండా.. ప్రతి ఎకరాలో భూసార పరీక్షలు చేసి పంట సాగయ్యేలా చర్యలు చేపట్టాలి. శాటిలైట్ ఇమేజ్ ద్వారా భూమిలోని కాంపోజిషన్ను తెలుసుకోవచ్చు. డ్రోన్ల ద్వారా భూమిలోని మినరల్ డిపాజిట్లను ఇంకా దగ్గరగా తెలుసుకునే అవకాశం వస్తోంది. ఆ రె పోర్టుల ద్వారా వ్యవసాయంలో ప్లాంట్ డాక్టర్ -కటి తయారవుతుంది. కాన్సెప్ట్ తీసుకురావచ్చు. అప్పుడు పంటలకు ఎంత మోతాదులో ఎరువులు వేయాలో సుల భంగా తెలుస్తుంది. ఇటువంటి టెక్నాలజీని మన విద్యార్థులకు నేర్పించాలి..

### ఏఐలో మనమే లీడర్లుగా ఉండాలి.

▶▶ ప్రపంచ స్థాయిలో మన విద్యార్థులను అనేక రంగాల్లో లీడర్లుగా చూడాలను కుంటున్నాం. అందుకు తగ్గట్టుగా మనం చదువులు అందిస్తున్నామో. లేదో ఆలోచించాలి. ఇప్పుడు ఆర్టిఫిషి యల్ ఇంటిలిజెన్స్ విప్లవం వేగంగా అడుగులు వేస్తోంది. అందులో మనం వెనుకబడితే కేవలం అనుసరించే వాళ్లు గానే మిగిలిపోతాం. ఏఐ అభివృద్ధి చెం దేకొద్దీ.. దానిని వినియోగించుకుని, సామర్థ్యాన్ని పెంచుకునే వర్గం: ఒకటై తే.. ఏఐని క్రియేట్ చేసే వర్గం మరొకటి తయారవుతుంది.

▶▶ టెక్నాలజీ పరంగా తొలి రివల్యూషన్ 1784లో స్టీమ్తో నడిచే రైలు ఇంజన్ ద్వారా చూశాం. ఆ తర్వాత 100 ఏళ్లకు విద్యుత్. 1960-70ల్లో కంప్యూటర్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రూపం లో మరో రెండు విప్లవాలు అత్యంత మార్పును తీసుకొచ్చాయి. ఈ మూడిం టిలోనూ మనం వెనుకబడ్డాం. ఏదీ క్రీ. యేట్ చేసే పరిస్థితుల్లో లేం. అందుకే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మనం క్రీ. యేటర్లుగా మారాలి. ఈ రంగంలో మ నమే లీడర్లుగా ఉండాలి. అందుకోసం ఆ దిశగా అడుగులు వేగంగా వేయాలి.

దవ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు ఇచ్చాం.. దీనికి తదుపరిగా మరిన్ని మార్పులు చేయ డానికి సిద్ధంగా ఉన్నాం. ఎమర్జింగ్ టెక్నాల జీల్లో చాలా విధానాలు అందుబాటులోకి వ చ్చాయి,



అవసరమైతే ఇంటర్నెట్లోని కంటెంట్ ద్వారా టెక్నాలజీ వాడకంపై శిక్షణ ఇస్తే మనకూ తగినంత ఫ్యాకల్టీ సిద్ధమవుతారు.

### హైలెవల్ అకడమిక్ బోర్డు

▶▶ ఆక్స్ఫర్డ్, హార్వర్డ్, ఎంఐటీ, కేంబ్రిడ్జ్ వంటి ప్రతి ష్టాత్మక విద్యా సంస్థల్లోని పాఠ్యపుస్తకాలు, బోధ నా పద్ధతులు, ప్రశ్నపత్రాల సరళి మన కంటే ఎంతో భిన్నంగా ఉంటుంది. అక్కడ టెక్ట్స్ బుక్స్ విద్యార్థులకు ఇచ్చి సమాధానాలు రాయిస్తారు. తద్వారా ప్రాక్టికల్ అప్లికబిలిటీని పరీక్షిస్తారు. అందుకే మనదగ్గర కూడా ప్రశ్నపత్రాల రూపక ల్పన, బోధనా పద్ధతులు మారాలి. ఒక్కో ప ర్సిటీ ఒక్కో రకంగా కరిక్యులమ్ తయా రు చేయడం కాకుండా అందరూ అనుసరించే లా ఒక నిర్దిష్టమైన కరిక్యులమ్ రూపొందించాలి.

▶▶ అందుకే పాఠశాల విద్య, ఉన్నత విద్య స్థాయిలో వేర్వేరుగా ప్రత్యేక బోర్డులను ఏర్పాటు : చేయడం తో పాటు మనం విజన్ కోసం ఒక హైలెవల్ అక డమిక్ బోర్డు అవసరం. ప్రపంచంలోనే అత్యు త్తమ ప్రతిభావంతులతో ఈ బోర్డును ఏర్పాటు చేద్దాం. తద్వారా పాశ్చాత్య దేశాల విద్యా విధానంలోని అంశాలతో మన కరిక్యులమ్ను రీడిజైన్ చేద్దాం. పాఠ్యప్రణాళికను, బోధనను, ప్రశ్నపత్రాల తీరును మారుద్దాం.

### పాఠశాల స్థాయి నుంచే మార్పులు

▶▶ విద్యా వ్యవస్థలో పాఠశాలస్థాయి నుంచే సమూల మార్పులు రావాలి. ఇప్పటికే మనం ఆ దిశగా చర్యలు చేపట్టాం. ఇంగ్లిష్ మీడియం చదువులు, బైలింగ్వల్ పాఠ్య పుస్తకాలు, ఆరో తరగతి తీసుకొచ్చాం. డిసెంబర్ నాటికి 63 వేల క్లాస్ రూమ్స్ ను ఐఎఫ్పీ ప్యానెల్స్ డిజిటలైజ్ చేస్తు న్నాం. ఇప్పటికే 31 వేల తరగతి గదుల్లో భూసార పరీక్షలు చేసి పంట సాగయ్యేలా ప్యానెల్స్ ఏర్పాటు చేశాం.

▶▶ జై జూస్ కంటెంట్‌ను ఇంటిగ్రేట్ చేశాం. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చాం. దీనికితదుపరి మరిన్ని మార్పులు చేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఎమర్జింగ్ టెక్నాలజీలో చాలా విధానాలు అందుబాటులోకి వచ్చాయి. అవసరమైతే ఇంటర్నెట్‌లోని కంటెంట్ ద్వారా వాడకంపై శిక్షణిస్తే మనకు తగినత ఫ్యాకల్టీ సిద్ధమవుతారు.

▶▶ విద్యా రంగంలో ఇప్పుడు జరుగుతున్న మార్పు లను గమనిస్తే.. మనం ఒక స్థాయిలో ఉంటే.... లక్ష్యం ఇంకో స్థాయిలో ఉంది. ఈ గ్యాపు పూ డాలంటే వైస్ చాన్సలర్లు కూడా ఆలోచించాలి. దీనిపై మరిన్ని సమాలోచనలకు నాలుగైదు యూనివర్సిటీలతో వర్కింగ్ గ్రూపులను ఏర్పా టు చేయాలి. మెడికల్, ఇంజినీరింగ్ తో పాటు ఇతర ఫ్యాకల్టీలు కూడా గ్రూపులుగా ఏర్పాటు చేసుకుని అత్యుత్తమ పాఠ్య ప్రణాళిక, అత్యు త్తమ బోధనా పద్ధతులను ఖరారు చేయాలి.

▶▶ ఆ మంత్రి బొత్స, సీఎస్ జవహర్రెడ్డి, వైద్య ఆరో గ్య శాఖ స్పెషల్ సీఎస్ ఎంటీ కృష్ణబాబు, వ్యవ సాయ శాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది. పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ చర్యలు చేట్టాలి. శాటిలైట్ ఇమేజ్ ద్వారా భూ బైజూస్ కంటెంట్ను ఇంటిగ్రేట్ చేశాం. ఎనిమి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





సీఎం జగన్మోహన్ రెడ్డిని సన్మానించిన నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె పద్మరాజు

# సంపాదకీయం




## చిహ్నాం- సందేశం

మనుషుల మధ్య దూరాలను తగ్గించి దేశ భౌగోళికస్వరూపంతో జాతిజనులను మమేకం చేసేవే జాతీయచిహ్నాలు.వాటి వెనుకగల తాత్వికతతో మనకు చాలా సంబంధముంది. అవి గతచరిత్రను వర్తమానంతో భావైక్యంచేసి మనల్ని జ్ఞానధారలలో తడిసేటట్టు చేస్తాయి. భిన్నసంస్కృతుల,భాషల నిలయమైన మనదేశంలో జాతీయ పతాకం, అశోకుని ధర్మచక్రం, స్థూపం,జాతీయ వృక్షం,పక్షి, మృగం, పుష్పం, జాతీయ గీతాలు,పైడిమర్రి వేంకట సుబ్బారావు రచించిన ప్రతిజ్ఞ... ఇలా ఇవన్నీ మన ప్రాచీన నాగరకతల జ్ఞాపకాలుగా గతాన్ని స్ఫురణకు తెస్తాయి.మనమట్టి వాసనను, మనవైన విలువల్ని ఎలుగెత్తి చాటుతాయి.సుప్తమైన జాతిని జాగృతంచేస్తూ గతవైభవ స్మరణ కలిగిస్తాయి.

తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించిన మూడు రంగుల పతాకం, మధ్యలో ఇరవైనాలుగు ఆకుల నీలిరంగు ధర్మచక్రం జాతీయోద్యమంలో స్ఫూర్తిగా నిలిచి స్వాతంత్ర్యం లభించాక అధికారిక పతాకమైంది.

బోధివృక్షం కింద జ్ఞానోదయమైన తర్వాత బుద్ధుడు తొలి ప్రవచనం చేసింది గయలోని సారనాథ్ ప్రాంతం.అందుకనే మౌర్యచక్రవర్తి అశోకుడు అక్కడ ఒకస్థూపాన్ని, దానిమీద నాలుగు సింహాల శిల్పాన్ని నిర్మించాడు. దానినే స్వతంత్ర భారతదేశం జాతీయచిహ్నాంగా ఎంపిక చేసుకుంది.నాలుగు సింహాల శిల్పంలో క్రింద ముండకోపనిషత్తులోని "సత్యమేవ జయతే"(సత్యమే జయిస్తుంది) అనే దేవనాగరలిపిలోని మాట కనిపిస్తుంది.మాధవ్ సాహ్ని దీనిని జాతీయ చిహ్నాంగా ఎంపిక చేశారు. నాలుగు సింహాలు శక్తి,గౌరవం, ధైర్యం,విశ్వాసం అనే నాలుగు గుణాలకు ప్రతీకలు.గుండ్రటి వేదిక చుట్టూ అశోకుని ధర్మచక్రాలు. ఆ చక్రాలమధ్య బలిష్టమైన ఎద్దు, పరుగులుతీసే గుర్రం, ఏనుగు, సింహం బొమ్మలు నాలుగు దిక్కులను చూసిస్తున్నాయి. మన రాష్ట్రపతి రాజముద్రిక, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికార రాజముద్ర కూడా ఇదే.మన కరెన్సీ, పాస్పోర్ట్ ల మీదకూడా ఇదే ముద్ర ఉంటుంది.

భారతీయ జీవనంతో అనిర్వచనీయమైన అనుబంధం కలిగిన గంగానదిని మన జాతీయ నదిగా, వైదికసాహిత్యంలో వైద్యశాస్త్రంలో ప్రాధాన్యం కలిగిన మర్రిచెట్టును జాతీయవృక్షంగా, స్వచ్ఛతకి వికాసానికి ప్రత్యేకంగా నిలిచిన కమలం జాతీయ పుష్పంగా, మామిడిపండు జాతీయఫలంగా,శక్తిసామర్థ్యాలకు పేరొందిన బెంగాల్ టైగర్ని జాతీయ మృగంగా,నెమలిని జాతీయ పక్షిగా, బంకించంద్ర చటర్జీ ఆనందమఠం నవలలోని వందేమాతరాన్ని జాతీయ గేయంగా, రవీంద్రనాథ్ ఠాగూర్ తత్వబోధ ప్రకాశికలో ప్రచురించిన జనగణమనను జాతీయగీతంగా, హాకీని జాతీయక్రీడగా, ఇలా ఎన్నో జాతీయ చిహ్నాలను మనం తయారు చేసుకున్నాం. వాటిని గౌరవించే దృక్పథాన్ని కలిగి ఉండటం కూడా మన బాధ్యతే.

స్వాతంత్ర్య దినోత్సవం,గణతంత్ర దినోత్సవం సందర్భాల్లో మనలో విపరీతమైన దేశభక్తి సోషల్ మీడియాలో పొంగిపొర్లిపోతుంది. పనిచేస్తున్న వ్యవస్థపట్ల, నివసిస్తున్న సమాజం పట్ల గౌరవాన్ని,బాధ్యతను,సేవలను, సమైక్యాన్ని కలిగి ఉండటాన్ని నిజమైన దేశభక్తిగా భావించి, నిర్వర్తించే వ్యక్తులుగా మనగలగటం ఇవాళ చాలా ముఖ్యం.

# జీవనశైలి మార్పుతోనే గుండెకు రక్షణ

**క్లినికల్ న్యూరోఅనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ స్వామి కె.బి**



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.బి.స్వామి

నేటి ఆధునిక ఒత్తిడి ప్రపంచంలో వయస్సుతో సంబంధం లేకుండా ఆకస్మిక గుండెపోటులు సంభవిస్తున్నాయని, జీవనశైలి మార్పుతోనే గుండె సమస్యల నుండి రక్షణ పొందగలమని హెచ్.ఓ.డి అండ్ ప్రొఫెసర్ ఆఫ్ క్లినికల్ న్యూరో అనాటమీ, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫైర్స్ లింకన్ యూనివర్సిటీ మలేషియా ప్రొఫెసర్ స్వామి కె.బి అన్నారు. ఆదికవి నన్నయ యూననివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డిపార్టమెంట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, ప్రొఫెసర్ డాక్టర్ స్వామి కె.బి, ప్రోగ్రామ్ కన్వీనర్ డా.పి.విజయనిర్మల హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ లైఫ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో "లైఫ్ స్టైల్ మోడిఫికేషన్ సేవిస్ ఫ్రమ్ సడన్ కార్డియాక్ డెత్స్" పై అంతర్జాతీయ అతిథి ఉపన్యాసాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. ప్రస్తుత కాలంలో ఎక్కువ మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారని, వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుతో మరణిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆకస్మికంగా సంభవించే గుండె సమస్యల పట్ల అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రొఫెసర్ స్వామి కె.బి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో గుండెపోటుతో మరణించే వారి సంఖ్య ఎక్కువయిందన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, వాతారణ పరిస్థితులు, శారీర మానసిక ఆరోగ్య పరిస్థితులు వంటి గుండె సమస్యలకు ఏ విధంగా కారణం అవుతున్నాయనే విషయాలని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. గుండె సంబంధిత వివిధ సమస్యలను ముందుగా గుర్తించడం, వాటికి తగిన జాగ్రత్తలు తీసుకోవడం వంటి విషయాలను తెలియజేసారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని, మద్యపానం, ధూమపానం, ఒత్తిళ్ళకు లోనుకావడం, అధిక వ్యాయామం వంటివి ప్రమాదాలకు కారణమన్నారు. మన జీవనశైలిలో మార్పు తీసుకురావడం ద్వారా గుండె సమస్యల నుండి దూరంకావచ్చునని తెలియజేసారు. ఆకస్మికంగా గుండెపోటు వస్తే చేయవల్సిన ప్రథమ చికిత్స, గోల్డెన్ అవర్ లను గురించి వివరించారు. గ్యాస్ట్రిక్ సమస్యలు, గుండె సమస్యల మధ్య వ్యత్యాసాన్ని తెలియజేసారు. రెగ్యులర్ గా జనరల్ చెకప్ లను చేయించుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో జూవాలజీ విభాగాధిపతి, కన్వీనర్ డా.పి.విజయనిర్మల, అధ్యాపకులు, డా.ఎ.మట్టారెడ్డి, డా.డి.కళ్యాణి, జ్యోతి స్వామి,డా.శ్రీధర్,డా.సతీష్ మరియు లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జెట్టి రవిశంకర్‌కు పిహెచ్.డి డిగ్రీ ప్రదానం

**10.07.23 (మీడియాసెల్)**

డిపార్ట్ మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్, ఆదికవి నన్నయ యూనివర్శిటీ లో రవిశంకర్ జెట్టి పరిశోధనకు పీహెచ్.డి.డిగ్రీ ప్రదానం చేసారు. సోమవారం యూనివర్సిటీలోని వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె. పద్మరాజు పిహెచ్.డి ప్రదానం చేసి వివరాలను తెలియజేశారు. జెట్టి రవిశంకర్ 'ఆంధ్రప్రదేశ్ లోని ఎంపిక చేసిన నగరాల్లో క్యాపిటల్ మార్కెట్ల పట్ల పెట్టుబడి నిర్ణయం తీసుకోవడంలో పెట్టుబడిదారుల ప్రవర్తన' అనే అంశంపై పరిశోధన చేశారని అన్నారు. తన పరిశోధనలో భాగంగా క్యాపిటల్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టేవారు ఏ విధంగా ఆలోచిస్తారు, వారిపై ఏ విధమైన కారకాలు ప్రభావితం చేస్తాయి మరియు క్రియాశీలక పెట్టుబడులను ఎలా ప్రోత్సహించాలి అదే విధంగా నష్టాలను తగ్గించుకుని విజ్ఞతతో లాభాలను ఆర్జించే పలురకాల ప్రణాళికలను ప్రతిపాదించారని రీసెర్చ్ గైడ్ డా. ఎన్. ఉదయభాస్కర్ పేర్కొన్నారు. తన పరిశోధనకి సంబంధించి మూడు ఇంటర్నేషనల్ పబ్లికేషన్స్ ను ప్రచురించారు. ఈ కార్యక్రమంలో డా.జెట్టి రవిశంకర్ ని వీసీ ఆచార్య పద్మరాజు,



రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, డీన్ ఆర్ అండ్ డి ఆచార్య కె. రమణేశ్వరి, మేనేజ్ మెంట్ విభాగాధిపతి డా. యన్. ఉదయ భాస్కర్, డా. వి.ఉమామహేశ్వరీ దేవి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

# దిడ్డి శ్రీనివాసరావుకు పిహెచ్.డి. ప్రదానం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ లో దిడ్డి శ్రీనివాసరావు పిహెచ్.డి. పూర్తి చేసారని వీసీ ఆచార్య కె.పద్మరాజు పిహెచ్.డి. డిగ్రీ ప్రదానం చేసారు. యూనివర్సిటీలో వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు పిహెచ్.డి. పట్టాను దిడ్డి శ్రీనివాసరావుకు ప్రదానం చేసి వివరాలను తెలియజేసారు. యూనివర్సిటీ మ్యాథమెటిక్స్ విభాగంలో డా.ఆర్.డేవిడ్ కుమార్ గైడ్ గా, డా.ఎం. కమలకుమారి కోగైడ్ గా దిడ్డి శ్రీనివాసరావు పిహెచ్.డి. పూర్తి చేసారని అన్నారు. స్టడీ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ ఫర్ ఆఫ్ సమ్ నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ అనే అంశంపై పరిశోధన చేసారని చెప్పారు. ఈయనకు యూజీసీ ఆమోదం పొందిన ఐదు పబ్లికేషన్స్ ఉన్నాయన్నారు. శ్రీనివాసరావును వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ డీన్ డా.కె.రమణేశ్వరి, విభాగాధిపతి డా.కె.రేవతి లు అభినందించారు.

## మంచిమాట

ఒకరి మాట నిన్ను
బాధపెట్టి నిద్రలేకుండా
చేసింది అంటే.. అది ఆ
మాటకి వున్న బలం
కాదు..
నీ మనసుకు వున్న
బలహీనత

# సాంకేతిక పరిజ్ఞానంతో ఆక్వారంగం అభివృద్ధి




**10.07.23 (మీడియాసెల్)**

ఆక్వాకల్చర్ రంగానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించడం ద్వారా విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావచ్చునని, సుస్థిరాభివృద్ధిని సాధించవచ్చునని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలియజేసారు. సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ ఆక్వాకల్చర్ అండ్ జూవాలజీ ఆధ్వర్యంలో నేషనల్ ఫిష్ ఫార్మర్స్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై ప్రకృతి సిద్ధమైన వ్యవసాయ విధానాలను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్ తరాలకు భరోసాతో పాటు ఆదాయాలను ఆర్జించవచ్చునని అన్నారు. పరిశోధనలన్ని గ్రంథాలయాలలో పబ్లికేషన్ రూపంలో పోగుపడిపోతున్నాయని వాటి ఫలాలు సమాజానికి పూర్తిగా ఉపయోగపడటం లేదని అన్నారు. పరిశోధనలు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని, ఇంటర్ డిస్ప్లినరీ రిసెర్చ్ ను ప్రోత్సహించాలని తెలియజేసారు. అలాగే ఇటీవల ఇస్రో తీసుకువచ్చిన నావిక్ సిస్టమ్ గురించి ఇండియన్ రిజినల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆక్వాకల్చర్ పాండ్స్ లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డిజర్వోడ్ ఆక్సిజన్ పరిమాణాలను ఏ విధంగా పరిశీలించవచ్చునో వివరించారు. ఆక్వాకల్చర్ సబ్జెక్టుపై పట్టుసాధించి ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఆక్వాకల్చర్ కు అధిక ప్రాధాన్యం ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశిష్ట అతిథి ఇంటిగ్రేటెడ్ ఫిష్ ఫార్మింగ్ జిల్లా అధికారి మరియు రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జి.వెంకటరత్నం మాట్లాడుతూ ప్రస్తుతం అవలంబిస్తున్న వ్యవసాయ విధానాల వలన ప్రకృతి ఏ విధంగా నాశనం అవుతుందో వివరించారు. అలాగే ప్రజల ఆరోగ్యాలు ఏ విధంగా ప్రమాదాల బారిన పడుతున్నాయనే విషయాలను తెలయజేసారు. ఈ ప్రమాదాలను అధిగమించడానికి ప్రకృతి వ్యవసాయమే సరైన విధానమని, ఇంటిగ్రేటెడ్ ఫిష్ ఫార్మింగ్ వలన అధిక లాభాలు సంపాదించే విధానాలను సూచించారు. ఉంగుటూరు మండలంలో తాను స్వయంగా చేస్తున్న ఇంటిగ్రేటెడ్ ఫిష్ ఫార్మింగ్ ను గురించి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి శాస్త్ర వేత్తలు, నిష్ణాతులు తమ వ్యవసాయ విధానాలను కొనియాడారని తెలియజేసారు. తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. అనంతరం యూనివర్సిటీ ఆక్వాకల్చర్ రిసెర్చ్ పాండ్ ను సందర్శించి పలు సూచనలనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్, జూవాలజీ విభాగాధిపతి డా.పి.విజయనిర్మల, ఆర్ అండ్ డి డీన్, ఆక్వాకల్చర్ విభాగాధిపతి ఆచార్య కె.రమణేశ్వరి, బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.ఎ.మట్టారెడ్డి, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా.డి.కళ్యాణి, అక్వాకల్చర్ అధ్యాపకులు డా.డి.శ్రీధర్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా సెయింట్ థెరీసా స్నాతకోత్సవం



**15.07.23 (మీడియాసెల్)**

యువత ఉపాధి కోసం ఇతరులపై ఆధారపడకుండా స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి పెట్టాలని ఆదికవి నన్నయ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ కె.పద్మరాజు పిలుపునిచ్చారు. స్థానిక సెయింట్ థెరిస్సా మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన స్నాతకోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాలన్నింటిలో దేశంలోనే ఎక్కువ సంఖ్యలో యువత ఉన్నారని, దీంతో ప్రపంచ దేశాలు ఈ దేశ యువత పురోభివృద్ధిపై సారిస్తున్నాయన్నారు. విద్యాభ్యాసం పూర్తికాగానే యువత సృజనాత్మకంగా ఆలోచిస్తూ నూతన వ్యాపార అవకాశాలపై దృష్టి సారించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ మెర్సీ మాట్లాడుతూ విద్యార్థినులు మూడేళ్లలో కళాశాలలో తాము నేర్చుకున్న అంశాలతో జీవి తంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిం చారు. తమ కళాశాలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్ లీలా సరోజిని తలసైనిక్ క్యాంపులో ప్రథమ స్థానంలో నిలిచిందని, అలాగే భావన మానస కర్తవ్యపథ్ లో రిపబ్లిక్ డే పెరేడ్లో పాల్గొని రాష్ట్రపతి గౌరవాన్ని పొందిందని తెలి పారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులైన విద్యార్థినులకు వైస్ చాన్సలర్ పద్మరాజు చేతులమీదుగా బంగారు, వెండి పతకాలు ప్రదానం చేశారు. కళాశాల కర స్పాండెంట్ ఎర్నెస్టిన్ ఫెర్నాండెజ్, వైస్ ప్రిన్స్ పాల్ మరియా క్రిస్టియా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ సుశీల, ఇంటర్ వైస్ ప్రిన్సాల్ ఫాతిమా దిగాల్ పాల్గొన్నారు.




# పి.ఆర్.కళాశాలలో జాతీయ సదస్సువిజయవంతం



**15.07.23 (మీడియాసెల్)**

కాకినాడ పిఆర్ కాలేజీ లోని "నావెల్ మెటీరియల్స్, నానోటెక్నాలజీ మరియు బయోమెడికల్ అప్లికేషన్స్" పై జులై 15వ తేదీన నేషనల్ సెమినార్ ను ఘనంగా నిర్వహించారు. ఫిజిక్స్ & కెమిస్ట్రీ విభాగాలు పిఠాపురం రాజా ప్రభుత్వ కళాశాల (ఎ) కాకినాడ వారి ఆధ్వర్యంలో ఫిజిక్స్ విభాగం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం క్యాంపస్ తాడేపల్లిగూడెం సహకారంతో విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం తరపున క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య కొట్టి శ్రీరమేష్ హాజరయ్యారు.

## వీసి ఆచార్య కె.పద్మరాజుకు శుభాకాంక్షలు అందించిన ప్రముఖులు



మేడపాటి షర్మిళ రెడ్డి రూడా చైర్పర్సన్



ఆచార్య పసలపూడి జార్జ్ విక్టర్,పూర్వ ఉపకులపతి,ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం



డాక్టర్ టి. వి. నారాయణ
నేషనల్ ప్రెసిడెంట్, ది ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్




డా.తిరుపాణ్యం
ప్రిన్సిపాల్, పి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాకినాడ.

# కాకినాడలో ప్రపంచ జనాభా దినోత్సవం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ కాకినాడ నందు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా.ఎం.పోచయ్య అధ్యక్షతన క్యాంపస్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ జనాభా పెరుగుదల మరియు వాటి ప్రభావాలు అంశంపై ప్రొఫెసర్ ఆలపాటి శ్రీనివాస్ ముఖ్య వక్త మాట్లాడుతూ జనాభా పెరుగుదల అనేది మానవాళికే కాకుండా వివిధ జీవరాశులకు మరియు పర్యావరణానికి సంబంధించిన అంశం.ఎక్కువగా ప్రపంచంలో యువత కలిగిన దేశంగా మనం ప్రపంచ పర్యావరణానికి సంబంధించి ఈ జనాభా ఎదుగుదల పర్యావరణ సమతుల్యతను కాపాడడానికి ప్రణాళికలను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్యసమితి ఏర్పరచిన నిర్దేశకాలను అనుసరించాల్సిందిగా కోరారు. లింగ వివక్షత, కుల వివక్షత, వర్ణ వివక్షత వంటి సాంఘిక పరమైన అసమానతలను పారద్రోలి ఒక ఉన్నతమైన సంఘాన్ని ఏర్పరచవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఎం. నానిబాబు, డా. ఎం.శ్రీదేవి మరియు అధ్యాపకులు డా.స్టీఫెన్ , డా. మధు కుమార్, డా.గోపి, డా. అప్పారావు, రాధామాధవి, డా. ఉమారజిత తదితర బోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నిస్వార్థ జీవన వికాసం - టంగుటూరి ప్రకాశం

(1872 - 1957)

శాలువా నాకెందుకు అరటి పళ్ళు ఇస్తే ఒక పూట గడిచేదిగా అన్న మాజీ ముఖ్యమంత్రి. నాలుగో క్లాస్ చదువుతున్న ఓ కుఱ్ఱాడు తన పరీక్ష ఫీజుకు మూడు రూపాయలు లేక, వాటి కోసం తన ఊరుకు 25 మైళ్ళ దూరంలో ఉన్న వాళ్ళ బావ గారింటికి కాలి నడకన బయల్దేరాడు. తీరా చేసి బావ గారింటికి వెడితే 'నా దగ్గర మాత్రం ఎక్కడ ఉన్నాయిరా' అన్నాడా బావ గారు. చేసేదేముం దనుకుంటూ కాళ్ళీడ్చుకుంటూ 25 మైళ్ళు తిరిగి నడుచుకుంటూ ఇంటికొచ్చేశాడు, ఆ కుఱ్ఱాడు. ఆ పరిస్థితికి తల్లడిల్లి పోయిన ఆతని తల్లి తన పెళ్ళినాటి పట్టుచీరను అమ్మి ఆ మూడు రూపాయల ఫీజు కట్టింది.

ఆ తరువాత ఎన్నో ఎన్నెన్నో ఢక్కా మొక్కీలు తిని తన కిష్టమైన ప్లీడరీ పరీక్షలో నెగ్గి, అక్కడితో తృప్తి పడక ఇంగ్లండ్ పోయి, బారిష్టరయ్యి, మద్రాస్ మైలాపూర్ అరవ మేధావులతో పోటీపడి ఆ రోజులలోనే (1917-18 నాటికే) రోజుకు వెయ్యి రూపాయల ఫీజు తీసుకునే స్థాయిలో, కోస్తా జిల్లాలన్నిటిలో భూములు బంగళాలు కొనుగోలు చేసేటంతగా ఎదిగిన మన కాలపు మేరు నగధీరుడు శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు.

గాంధీజీ పిలుపుతో తన ప్లీడరు వృత్తిని వదిలి, జాతీయ ఉద్యమంలోకి ఉరికాడు. తన సర్వస్వాన్ని ప్రజాసేవకే అంకితం చేశాడు. లాయర్ గా ఎంతోమందిని జైళ్ళ నుంచి బైటకు తెచ్చిన ఆయన ప్రజల కోసం తాను స్వచ్ఛందంగా జైలు శిక్షను అనుభవించాడు.

గాంధీజీ ఆశయాల ప్రచారం కోసం 'స్వరాజ్య' పత్రికను స్థాపించి గాంధీజీ నిజమైన అనుచరునిగా ఆయన మెప్పును పొందాడు. అదే గాంధీజీ, కొందరి చెప్పుడు మాటలు విని ఆయనను తప్పు పట్టుకుంటే, గాంధీజీని సైతం నిలదీశాడు. సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా మద్రాస్ నగరంలో హర్తాళ్ జరిగినప్పుడు, తెల్లవాడి తుపాకీకి తన గుండెనే ఎదురు



పెట్టాడు. ఆనాటి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రానికి రెవిన్యూ మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశాడు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు (1953) తొలి తెలుగు ముఖ్యమంత్రి అయ్యాడు.

దురాశాపరుల మూలంగానూ, అప్పటి శాసన సభ స్పీకర్ తెలివి తక్కువ తనం మూలం గానూ ఒకే ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం పతనమైనప్పుడు, వ్యతిరేకంగా ఓటు వేసిన వారు తమ తప్పు తెలుసుకుని మళ్ళీ ఓటింగ్ కు వెడదామని బ్రతిమాలుకున్నా వినకుండా శాసనసభ నుండి తిన్నగా గవర్నర్ వద్దకు వెళ్ళి తన రాజీనామాను సమర్పించాడు. కేవలం 13 నెలల తన ప్రభుత్వ కాలంలో ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టులు స్థాపించాడు.

శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపించాడు. తెలుగు వారికి ఓ హైకోర్టు స్థాపించాడు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణకు కావలసిన మార్పులకు శాసనబద్ధత కల్పించాడు. సహకార రంగంలో తెలుగు రాష్ట్రాన్ని ప్రధమ స్థానంలో నిలిపాడు. బెజవాడలో కాటన్ దొర కట్టిన బ్యారేజి కొట్టుకుపోయే పరిస్థితి వస్తే, అప్పటి కేంద్ర ప్రభుత్వం పైసా కూడ ఇవ్వలేమని స్పష్టం చేస్తే, రాష్ట్ర నిధులనన్నీ మళ్ళించి యుద్ధ ప్రాతిపదికన బ్యారేజిను బాగు చేయించి నిలబెట్టాడు.

ఆ భారాన్ని పన్నుల రూపంలో ప్రజలమీద వెయ్యకుండా, ఆ లోటును సరిదిద్దాడు. అందుకే ప్రజలందరూ ఆ బ్యారేజ్ ను, ఆయన పేరునే ప్రకాశం బ్యారేజ్ గా పిలుచుకుంటున్నారు. రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా, దేశంలోనే తొలిసారిగా ఖైదీలందరినీ విడుదల చేశాడు. అంతటి మహనీయుడు తన చరమ దశలో కటిక దారిద్ర్యాన్ని అనుభవించాడు.


తనను శాలువతో సత్కరిస్తే 'ఈ శాలువ నాకెందుకురా! ఆ డబ్బుతో అరటి పళ్ళు కొని తెస్తే ఓ పూట గడిచేది కదురా!!' అని తన అనుచరునితో అన్నారంటే ఆయన పరిస్థితి అర్థం చేసుకోవచ్చు..

ఆయన మూలంగా అధికారంలోకి వచ్చిన మహా నాయకులందరూ అధికారం కోసం ఆయనకు వెన్నుపోటు పొడిచినా, ఆయన అధికారం కోసం ప్రాకులాడలేదు. 85 సంవత్సరాల వయస్సులో 1957 మే 20 న రోహిణీ కార్తె మండు టెండలో వడదెబ్బకు మరణించిన ఇద్దరు ముదుసలుల కుటుంబ పరామర్శ కోసం వెళ్ళి తాను వడదెబ్బ తిని తెలుగు పౌరుషాన్ని పై లోకాలకు తీసుకుపోయిన "ఆంధ్రకేసరి" టంగుటూరి ప్రకాశం పంతులు గారికి ఘన నివాళి.

**- నన్నయవాణి**

---

# నల్లజాతి సూరీడు నెల్సన్ మండేలా




వర్ణ వివక్షతకు వ్యతిరేకంగా, ప్రపంచశాంతి కోసం అలుపెరగని పోరాటం చేసిన నెల్సన్ మండేలా పుట్టిన జూలై 18న "అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం"గా జరుపుకుంటున్నాం. మండేలా గౌరవార్థం ఆయన పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా ఉండాలనే ఉద్దేశంతో 2009 నవంబర్ 10 న ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూలై 18న "అంతర్జాతీయ నెల్సన్ మండేలా దినోత్సవం"గా జరుపుకోవాలని తీర్మానించింది. దక్షిణాఫ్రికాలోనికి కేప్ ప్రాంతం,ఉచూట జిల్లా, మవేజో అనే ఊర్లో 1918 జూలై 18న జన్మించిన మండేలా దక్షిణాఫ్రికాకు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన మొదటి నాయకుడుగా కీర్తి గడించారు. గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింసాయుత పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చాయని చెప్పుకునే మండేలా తనదేశంలో నల్లజాతి వారి పట్ల చూపించే జాతి వివక్షత పై పోరాటం చేశారు.మొదట్లో మండేలా శాంతియుతంగా తన ప్రతిఘటన నిర్వహించిన కూడా 1956 డిసెంబర్ 5న దేశద్రోహంపై అరెస్టు చేయబడి జైల్లో పెట్టబడ్డారు.శాంతియుత పోరాటం వల్ల తను అనుకున్న లక్ష్యాలు సఫలం కాకపోవడంతో 1961 సాయుధ పోరాట విభాగాన్ని ఏర్పరిచి గెరిల్లా విధానం ద్వారా ప్రభుత్వం పై పోరాటం జరిపారు.దీంతో ఏప్రిల్ 20,1964న అక్కడి ప్రభుత్వం మండేలాను 27 సంవత్సరాలు జైల్లో పెట్టడం జరిగింది. అయితే ప్రపంచ దేశాలన్నీ దక్షిణాఫ్రికా ప్రభుత్వం పై ఒత్తిడి తేవడంతో 1990 ఫిబ్రవరి 11న కారాగారం నుండి విడుదలై రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1994 మే నుండి 1999 జూన్ వరకు దేశ అధ్యక్షునిగా పనిచేశారు.అనేక సమస్యలపై జాతీయ,అంతర్జాతీయ విధానాలలో చొరవ చూపారు.జైల్లో ఉన్నప్పుడు రాసిన ఆయన ఆత్మకథ "లాంగ్ వాక్ టు ఫ్రీడమ్" ఎంతోమందికి స్ఫూర్తినిచ్చింది. మండేలాకు ఎన్నో వందల కొద్ది జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించాయి. మన దేశం కూడా 1990లో భారతరత్న అవార్డుతో సత్కరించింది.అలాగే 1993లో "నోబెల్ శాంతి బహుమతి" అందుకున్నారు. నల్లజాతి వారి హక్కుల కోసం,దేశంలో వర్ణవివక్షత అనేది లేకుండా చేయడం కోసం, ప్రపంచ దేశాల మధ్య శాంతి కోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేసిన నెల్సన్ మండేలా నిరంతరం జ్వలించే నల్లజాతి సూరీడు.

బి.సుశాంత్ కుమార్
ANUR ALUMNI

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in